

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

3




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

సోమవారం 2-6-2025 పేజీలు : 6


# మున్సిపాలిటీల్లో 'మాన్‌సూన్'




జగిత్యాల, జూన్ 1 : వానాకాలంలో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం మాన్‌సూన్ పేరిట వంద రోజుల ప్రణాళికను రూపొందించింది. ఈనెల 2వ తేదీ నుంచి సెప్టెంబరు 10వ తేదీ వరకు అన్ని మున్సిపాలిటీల్లో మురుగు కాలువలు, నాలాలు, ఓపెన్, భూగర్భ డ్రైనేజీల్లో పూడికతీత పనులు చేపట్టనున్నారు. ముఖ్యంగా ముంపు ప్రాంతాల్లో డ్రైనేజీలు శుభ్రం చేయడంతో పాటు పాడైపోయిన మ్యాన్‌హెూళ్లను గుర్తించి మరమ్మతులు చేపట్టనున్నారు. మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ఆయా కార్యక్రమాలు చేపడుతూ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీల్లో వంద రోజుల ప్రణాళికను అమలు చేయడానికి అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది.




6 లో..

- -వానాకాలం సమస్యలను అధిగమించేందుకు 100 రోజుల ప్రణాళిక
- -నేటి నుంచి సెప్టెంబరు 10 వరకు యాక్షన్‌ప్లాన్ అమలు
- -ప్రజారోగ్యం, పారిశుధ్యంపై మున్సిపల్ శాఖ ప్రత్యేక దృష్టి

## రోళ్ళ వాగు ప్రాజెక్ట్ సందర్శించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



2 లో..

లేచాడు రూరల్, జూన్ 1,(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడంతోనే రోళ్ళ వాగు ప్రాజెక్టుకు మోక్షం వచ్చినట్టు కనిపిస్తుంది వాస్తవంగా రోళ్ల వాగు ఒకనాడు ఇది రాజుల చెరువు రాజుల చేరువుగా ఉన్నటువంటి ఈ బీర్పూర్ నరసింహుల పల్లె సంబంధించినటువంటి యొక్క చెరువును శ్రీరాం సాగర్ ప్రాజెక్టు బ్యాలెన్సింగ్ రిజర్వాయరుగా చేపట్టబడే విధంగా ధర్మపురి మండలం చివరి వరకు చిత్రవేని గూడెం గాని చర్లపల్లి కండ్లపల్లి రంగసాగర్ తుంగూరు కొల్వాయి చివరి గ్రామాల వరకు నీరు అందింప చేయబడే విధంగా ఈ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ రూపొందించబడినది.రోళ్లవాగు అప్పుడు .25 టీఎంసీ తో రూపొందించినారు వాస్తవంగా మనకు సీజన్ లో నీటి విడుదల ఆన్ %డ% ఆఫ్ సిస్టమ్ కాబట్టి మనకు .25 టీఎంసీ స్టోరేజ్ నిలువలను విడుతల వారిగా నీరు నింపుకోని మనం సాగు చేసుకోవడం జరుగుతుండే గత ప్రభుత్వం ఈ .25 టీఎంసీ ఉన్న నీటి నిలువను 1 టీఎంసీగా దాన్ని పెంచే విదంగా ఈ రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునికీకరణ కార్యక్రమాన్ని ఆనాడు

## నేడు పలు జిల్లాలకు వర్ష సూచన



**హైదరాబాద్, జూన్ 1:** రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో పలు జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన చేసింది. కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం నారాయణపేట, వనపర్తి, గద్వాల, నల్లగొండ, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, జనగాం, ఖమ్మం జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, యాదాద్రి, వికారాబాద్, నారాయణపేట, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన సింగరేణి జీఎం

**గోదావరిఖని , జూన్ 1 (ప్రజా జ్యోతి):**
సింగరేణి ఆర్జీ1 జిఎం లలిత్ కుమార్ తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు.ఆదివారం వివిధ డిపార్ట్ మెంట్ అధికారులతో కలసి గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంను సందర్శించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సోమవారం సాయంత్రం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఫుడ్ కోర్ట్ స్టాల్స్,ప్రముఖ కళాకారులచే ధూం ధాం,కనుల విందు చేసే తెలంగాణ కల్చరల్ షో,జబర్దస్త్ కళాకారులచే నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయలని విజ్ఞప్తి చేశారు.యూనియన్నాయకులు,ప్రతినిధులుసహాయ,సహకారాల అందించాలని ఎం కోరారు.వీక్షకుల ఎలాంటి ఇబ్బందులు,అసౌకర్యాలు కలుగకుండా అధికారులు తగిన



ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.యూనియన్ నాయకులు,కార్యకర్తలు,కార్మికు,ప్రాంతంలోని అన్ని వర్గ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని లలిత్ కుమార్ పిలుపునిచ్చారు.



## పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

**మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 1, ప్రజా జ్యోతి:**
మండల కేంద్రంలోని ఆరపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం తో ఆదివారం సాయంత్రం మెట్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. కిరణ్ కుమార్ తన సిబ్బందితో రైడ్ చేసి పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకుని వారివద్ద నుండి రూ. 13570/- నగదు స్వాధీన పరుచుకున్నారు. తదుపరి చర్యలు తీసుకోవడం జరిగినదని తెలిపినారు.

## రోళ్ళ వాగు ప్రాజెక్ట్ సందర్శించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



**లేచాడు రూరల్, జూన్ 1,(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడంతోనే రోళ్ళ వాగు ప్రాజెక్టుకు మోక్షం వచ్చినట్టు కనిపిస్తుంది వాస్తవంగా రోళ్ల వాగు ఒకనాడు ఇది రాజుల చెరువు రాజుల చేరువుగా ఉన్నటువంటి ఈ బీర్పూర్ నరసింహుల పల్లె సంబంధించినటువంటి యొక్క చెరువును శ్రీరాం సాగర్ ప్రాజెక్టు బ్యాలెన్సింగ్ రిజర్వాయరుగా చేపట్టబడే విధంగా ధర్మపురి మండలం చివరి వరకు చిత్రవేని గూడెం గాని చర్లపల్లి కండ్లపల్లి రంగసాగర్ తుంగూరు కొల్వాయి చివరి గ్రామాల వరకు నీరు అందింప చేయబడే విధంగా ఈ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ రూపొందించబడినది.రోళ్లవాగు అప్పుడు .25 టీఎంసీ తో రూపొందించినారు వాస్తవంగా మనకు సీజన్ లో నీటి విడుదల ఆన్ %ఁ% ఆఫ్ సిస్టమ్ కాబట్టి మనకు .25 టీఎంసీ స్టోరేజ్ నిలువలను విడుతల వారిగా నీరు నింపుకోని మనం సాగు చేసుకోవడం జరుగుతుండే గత ప్రభుత్వం ఈ .25 టీఎంసీ ఉన్న నీటి నిలువను 1 టీఎంసీగా దాన్ని పెంచే విదంగా ఈ రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునికీకరణ కార్యక్రమాన్ని ఆనాడు 60 కోట్లతోని తెరపైకి తేవడం జరిగింది.ఏ రోళ్లవాగు ప్రాజెక్ట్ అదునికరణ తెరమీదకు రావడం జరిగిందో ఈ బీర్పూర్ మండల వాస్తవ్యులు ధర్మపురి ప్రాంతం వారికి ఒక విధంగా కష్టాలు మొదలు అయినాయని చెప్పక తప్పదుఅంతకుముందు .25 టీఎంసీ ఎప్పుడూ కూడా ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు కొంత సమస్య అయినా కూడా పంటలు తడి ఆరిపోకుండా నీటి సౌకర్యం పొందడం జరుగుతుండే.ఏదో మంచి జరుగుతుందని ఆశించినం కానీ ఆ మంచి జరగటం చేయటం లోపల ఆనాటి ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గతంలో ఒకసారి బండ్ బ్రీచ్ అయిపోతే కింద వందలాది ఎకరాలు ఇసుక మెటల్ వేశాయి ఇసుక మెటల్ వేసి మన పంటను నష్టపోవడంతో పాటుగా భూములు అన్నీ కూడా ఇసుక తోడైయడం కూడా పెద్ద సమస్య అయింది.అప్పటి ప్రభుత్వం ఏ విధమైన నష్టపరిహారం చెల్లించకపోవడం మత్స్య సంపద కూడా కోల్పోయాం మత్స్య కార్మికులు గంగపుత్రులు ఈ నాలుగు గ్రామాలలో ఎక్కువగా ఉంటారు కోట్ల విలువగల మత్స్య సంపదను కోల్పోయారు ఏ విధమైన సహాయం అందకపోవడం.ఒక పరిస్థితిలో రెండవ పంటకు నీటి విడుదల చేసే పరిస్థితి కూడా లేకుండే ఆరోజు బీర్పూర్ ప్రాంతం దిగువ గ్రామాల వారు అందరూ కూడా ఉద్యమించి మధ్యాహ్నం 11 గంటలకు ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటల వరకు నిరాహార దీక్ష చేస్తే ఈఈ అందరూ వచ్చి నీటి విడుదలకు హామీ ఇచ్చి పంటలు కాపాడడం జరిగింది.




## ప్రాణాలు పోతే కానీ పట్టించుకోనీ సెస్ అధికారులు

### లూస్ వైర్లతో రైతులకు తప్పని తిప్పలు



**కొనరావుపేట:జూన్.1(ప్రజాజ్యోతి):** మండలంలోని కొలనూరు గ్రామంలో సుద్దాల నరేష్ కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో గత రెండు సంవత్సరాలుగా విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయానీ సెస్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని రైతు వాపోయాడు గత సంవత్సరం క్రితం ఇదే రైతుకు హార్వెస్టర్ వరి ధాన్యం కోసే సమయంలో విద్యుత్ షాక్ గురికావడం జరిగిందని తెలిపారు ఇప్పటికైనా సెస్ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా విద్యుత్ పోల్ వేసి లూజ్ వైర్లను సరిచేయాలని తెలిపాడు.

## గడ్డివానిపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల కి భూమి పూజ



**ఇల్లందకుంట, జూన్1( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ ప్రభుత్వము అత్యంత ప్రతిష్టాత్మకంగా పేదవారికి ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమాన్ని ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు గ్రామంలో ఇండ్ల కి ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించమన్నారు...గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని నిరుపేద కుటుంబాలకు కనీస అవసరాలు అయిన కూడు,గూడు, గుడ్డ మనిషికి అవసరమని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు కల సహకారం చేయాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఎన్నోసార్లు వేదికలపై ప్రకటించి ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వకుండా కాలయాపన చేసిందని గుర్తు చేశారు.అలాంటి పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఉండకూడదని మాట ఇస్తే చేసి చూపించాలని ఉద్దేశంతో బడుగు బలహీన వర్గాల కోరిక నెరవేర్చాలనే సంకల్పంతో ప్రారంభించి నిజమైన అర్హులకు ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ ప్రభుత్వంకి, వొడితల ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏఈ మహేష్, సెక్రటరీ సంతోష్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు



**కోనరావుపేట: జూన్.1(ప్రజా జ్యోతి):**
మలకపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నాగసముద్రం విజయ, నీరటి మనవ్వ, బండి లక్ష్మి, కర్రోల అనిత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్.కర్రోళ్ల భాస్కర్.మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోర్ర రవీందర్, పాకాల వినయ్ గౌడ్, కార్తీక్ గౌడ్, బోయిన దేవరాజు, కుంట వెంకటేష్ ఎదురుగట్ల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల

**పదేళ్ల నిరీక్షణ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పట్టాలు.**

**హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు..**

**జమ్మికుంటలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేసిన ప్రణవ్.**



**జమ్మికుంట, జూన్1( ప్రజాజ్యోతి ):** పదేళ్ల నిరీక్షణ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పేదలకు పంచుతుంటే వారి నుండి అనూహ్య స్పందన వస్తుందని,పేదవారి సొంతింటి కల గతంలో కాంగ్రెస్ పార్టీతో సాధ్యమైందని మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేరుస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం జమ్మికుంట పట్టణ పరిధిలోని 24,19,1,2 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల పట్టా పంపిణీ కార్యక్రమం ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.లబ్ధిదారులకు పట్టాలు ఇస్తున్న క్రమంలో వారు కొంత భావోద్వేగానికి లోనయ్యారు.పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు మాత్రమే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని,మళ్ళీ పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని,చేసేదే చెప్తుందని సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకునే నాయకులు నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.విడతల వారిగా అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పథకాలు అందజేస్తామని,రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్,సన్న బియ్యం,ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటి సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయానికి నిధుల మంజూరుకు వినతి



**చొప్పదండి ,జూన్1(ప్రజా జ్యోతి):** చొప్పదండిలోని దుర్గా మాత ఆలయానికి, సమ్మక్క సారలమ్మ గద్దెలకు తగిన నిధులు కేటాయించాలని ఆలయ నిర్వహణ కమిటీ ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సమర్పించిన వినతి పత్రంలో కోరింది. శివ కేశవ ఆలయం ఆనుకొని ఐదు ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క సారలమ్మ, దుర్గమ్మ గుడి నిర్మించుకున్నామని తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా జరుపుకుంటున్నామని వివరించారు. అయితే గద్దెల వద్దకు వెళ్ళు దారిలో వర్షాకాలం బురద ఉండడంతో అక్కడికి ప్రజలు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. దీంతోపాటు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో గుడికి గద్దెలకు రక్షణ కరువైందన్నారు. చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టాలని, సీసీ రోడ్డు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకుడు చీకట్ల లచ్చయ్య, పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దండే రాజయ్య, పలు కుల సంఘాల నాయకులు వడ్లూరి సుధాకర్, నలమాచు రామకృష్ణ, సిరిపురం గంగయ్య, దండే రవీందర్, క్యాతం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత

**-నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్**



**జమ్మికుంట, జూన్01( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం వార్డులలో మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారపల్లి బిక్షపతి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వోడతల ప్రణవ్ చేతుల మీదుగా అందజేశారు. వోడతల ప్రణవ్ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరికీ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం ఇల్లు త్వరగా నిర్మించుకోవాలని వాటికి వచ్చే బడ్జెట్ ఎప్పటికప్పుడు పొందాలని అన్నారు. 10 ఏళ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం మాటలే చెప్పింది గాని చేతుల్లో ఏ పని చేయలేదని, ఒకసారి కాంగ్రెస్ పార్టీ మాట చెప్తే ఆ మాట నిలబెట్టుకుంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లయితేనేమి, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుపేద కుటుంబాలకు సన్నబియ్యం, ఉచిత బస్సు, లాంటి అనేకమైన కార్యక్రమాలు చేస్తుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారపల్లి బిక్షపతి, దేశిని కోటి, పొన్నగంటి మల్లయ్య,ఎర్రం సతీష్ రెడ్డి, సుంకరి రమేష్, సాయిని రవి, గూడెపు సారంగపాణి, ములుగురి సదయ్య, పుదారి రేణుక –శివ కుమార్, తాజా మాజీ కౌన్సిలర్లు మేడిపల్లి రవీందర్, ఎలగందుల సరూప శ్రీహరి,పిట్టల శ్వేత రమేష్.. దేశిని రాధా సదానందం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూన్ -01:** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జూన్ 2న రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జూన్ 2న జరిగే అవతరణ దినోత్సవ వేడుకలకు మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని, ఉదయం 9.45 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని, ఉదయం 9.50 గంటలకు గౌరవ వందనం, ఉదయం 9.51 నుంచి 9.58 వరకు అమరవీరులకు నివాళి ఉంటుందని అన్నారు. వేడుకలలో ఉదయం 10 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన, తెలంగాణ జీతాలపన కార్యక్రమాలు ఉంటాయని , ఉదయం 10.11 నుంచి 10.15 వరకు పరేడ్ ఉంటుందని, అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. అవుతున్న దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా, డయాజ్, టెంట్ , బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి వేణు, డీసీపీ కరుణాకర్, ఏసీపి గజ్జి కృష్ణ, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ సేవ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సుల్తానాబాద్ జూన్ 1 (ప్రజాజ్యోతి):** సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ సేవ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం నియమించారు గౌరవ అధ్యక్షులుగా తిప్పారపు దయాకర్ అధ్యక్షులు ఆసంపల్లి కనకయ్య ఉపాధ్యక్షులు క్యా దాసి శంకరయ్య కలువల లక్ష్మణ్ న్యాతరి రాజేందర్ రుద్రారపు రాజయ్య ప్రధాన కార్యదర్శి భుసాక్క సుమన్ కార్యవర్గ సభ్యులు కలవల నరసయ్య బట్టు సాయి రుద్రారపు హరీష్ కళ్ళపెల్లి ఆకాష్ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు తిప్పారపు దయాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని. అంబేద్కర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు అలాగే కమిటీకి నియమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె శ్రీనివాస్ న్యాతరీ మహేందర్ చిలుక రాజేశం క్యాదశి పోచయ్య అంబేద్కర్ నగర్ పెద్దలు యువకులు పలువురు పాల్గొన్నారు.

## పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన ఉదయ్ నందన్ రెడ్డి



**వీణవంక జూన్1: (ప్రజా జ్యోతి):**
వీణవంక మండల కేంద్రంలో ఇటీవల పలు కారణాలతో మృతిచెందిన సమిడ్ల రామఅవ్వ,కీ,,శేలు రాయిశెట్టి రాజయ్య,కీ,,శేలు రేపాలా ప్రశాంత్, కీ,,శేలు టేకు రామ్ చందర్ చిత్రపటాలకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినయూఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి మృతి కల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, సమ్మిరెడ్డి,అమృత ప్రభాకర్, సమిడ్ల చిట్టీ,మర్రి రవి,అప్పని కొమురయ్య,దాసారపు లోకేష్,చందు,వంశీకృష్ణ,తోట్ల రాకేష్,నాగరాజు, తాళ్లపెల్లి కుమారస్వామి,కోరే రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైన్డింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**కరీంనగర్ బ్యూరో, జూన్ 01, (ప్రజాజ్యోతి):**
జన్నారం మండల వైన్డింగ్ అసోసియేషన్ నూతన కమిటీని నియమించడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా చారి, గౌరవ ఉపాధ్యక్షులుగా రవి, అధ్యక్షులుగా శ్రీధర్, ఉపాధ్యక్షులుగా ఇంతియాజ్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా పవన్ ను,బాడీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎన్నిక కాబడినవారందరూ (టియుఏం డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్,కేఈ డబ్ల్యు డబ్ల్యూ డబ్ల్యు ఏ) కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పామరాజు రామారావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దొంత రవీందర్,ఉపాధ్యక్షులు దొంతమల్ల రవి,వీరేశం గారు గౌస్,నాగరాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ కుల సంఘం అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక



**కొనరావుపేట:జూన్.1(ప్రజాజ్యోతి):**
మండలంలోని సుద్దాల గ్రామంలో మాదిగ కుల సంఘం అధ్యక్షులు గా దండు శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యదర్శి లుగా దొబ్బల దేవయ్య దొబ్బల అమోస్ దొబ్బల నరేశ్ దొబ్బల రాజయ్య కాంతయ్య ఒద్యారపు రాజయ్య దొబ్బల దేవానర్స్ బొడ్డు రాజయ్య ఒద్యారపు దాసు ( దండు )లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంఘం అభివృద్ధి కొరకు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు కుల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు

**వీణవంక జూన్ 1:( ప్రజా జ్యోతి):**
వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహిళలు నెత్తిన బోనాలనే ఎత్తుకొని డబ్బు చప్పులతో డ్యాన్సులు చేసుకుంటూ పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు.ఈ సందర్భంగా తాటి వనంలోనే గౌడ కులస్తులను రేణుక ఎల్లమ్మ తల్లి అండగా ఉండి కాపాడాలని మేక్కులు చెల్లించారు.గౌడ కుల సంఘ కుల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 24ఏళ్ళ కి ఒకే వేదికపై కలిసిన విద్యార్థులు

**జమ్మికుంట,జూన్01 (ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-2002 సంవత్సరం లో 10 తరగతిచదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం 24 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఓ ప్రైవేటు పంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు... పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోని చిన్నపుడు ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువులని ఆహ్వానించి శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామనాథం,వెంకటరమణ, కైలాసం, బొందయ్య,వరదరాజులు, రవీందర్ రెడ్డి, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి,నరసింహరాజు, కాత్యాయని, చంద్రకళ, అటెండర్ అంకుశవలి పూర్వ విద్యార్థులు



కుమార్,సోమేష్, ఆసిఫ్, తిరుపతి, అశోక్ నరేందర్, సురేష్,రాజిరెడ్డి, జ్యోతి, కవిత, రూప, స్వప్న పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 17ఏళ్ళ కి ఒకే వేదికపై కలిసిన విద్యార్థులు

**జమ్మికుంట,జూన్01 (ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం తనుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007-2008 సంవత్సరం లో 10 తరగతిచదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం 17 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు... వివిధ ప్రాంతాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో చిన్ననాడు గడిపిన విశేషాలు ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. తమ మొబైల్ ఫోన్ లో సెల్ఫీ ఫోటోలు తీసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువుల అడ్రెస్ లు తెలుసుకొని వారిని పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఆహ్వానించి శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా గురువులు మాట్లాడితూ



విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గుర్తుపెట్టుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనం కి ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు.. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ తమ కుటుంబాలను ఉన్నత స్థితిలో తీర్చిదిద్దుకోవాలని ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురోజు వెంకటేశ్వర్లు, మంగళపల్లి సంపత్, కొండపాక తిరుపతి, సంకీస రమాదేవి, పూర్వ విద్యార్థులు జూపాక ప్రభాకర్, వాసాల రాజకుమార్ , రుద్రవరం రాకేష్ , గోనే రాజు, గుంటి రవి, సిరిసేటి శ్రీకాంత్, జ్యోతి ,ప్రియాంక ,ప్రేమిజ, మౌనిక, అపర్ణ ,లత ,సుమలత, ప్రేమలత, స్వప్న ,అనూష, అమల,సజన,మమత, స్వప్న, రాములు, మధుకర్ ,అనిల్, ప్రశాంత్, సతీష్,, రాజు,రాజశేఖర్, గోనె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖని లో ఆపూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గోదావరిఖని , జూన్ 1 (ప్రజా జ్యోతి):**
వారందరూఒకే పాఠశాలలో పదేళ్లపాటు చదువుకున్నారు.అల్లరి పనులు చేశారు.ఆడి పడుకున్నారు.ఉన్నత చదువులకోసం ఇతర ప్రాంతాలకు వెళ్లారు.జీవితంలో స్థిరపడ్డారు.పాతికేళ్ల తర్వాత గోదావరిఖని వాణి విద్యా విహార్ 1999-2000 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు కలుసుకున్నారు.ఆదివారం గోదావరిఖని లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఒకరినొకరుకష్టసుఖాలుతెలుసుకున్నారు.చిన్నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పైగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.చిన్న



నాటి చదువుకున్న స్మృతులను తలుచుకుంటూ ఆనందంగా గడిపారు.అనంతరం తమకు చదువు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.

# ఉరివేసుకొని యువకుడు మృతి

**మల్లాపూర్ జూన్ 01,ప్రజాజ్యోతిః**ఉరివేసుకుని యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఒడ్డెర కాలానికి చెందిన దండుగుల శ్రీనివాస్(20) అనే యువకుడు ఆదివారం ఉరివేసుకొని మృతి చెందాడు. తండ్రి పోశెట్టి తల్లితో 20 సంవత్సరాల క్రితం విడాకులు తీసుకోగా చిన్నతనం నుండే కష్టాలు అనుభవించిన శ్రీనివాస్ ఇడ్లీ సెంటర్ పెట్టుకొని అది సరిగా నడకపోవడంతో చేసిన అప్పులు ఎక్కువ కావడంతో వాటిని తీర్చలేక జీవితంపై విరక్తి చెంది వ్యవసాయ భూమిలోని చింత చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమాష్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా హాస్పిటల్ కి తరలించారు.కాగా యువకుడి తాత శివరాత్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మల్లాపూర్ పోలీసులు తెలిపారు.



# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన గంగపుత్రులు



**జగిత్యాల టౌన్, జూన్ 1,(ప్రజాజ్యోతి)ః** జగిత్యాల పట్టణ ఉప్పరిపేట పెద్ద చెరువు వద్ద శ్రీ గంగా మాత దేవాలయంలో గంగమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి గంగమ్మ తల్లి బోనాల జాతర ఆహ్వాన పత్రికను అందజేసిన జగిత్యాల వాణి నగర్,బీట్ బజార్, బోయవాడ, పురానిపేట్ గంగపుత్ర సంఘం సభ్యులు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల్ టౌన్,జూన్ 1, (ప్రజాజ్యోతి)ః**జగిత్యాల పట్టణ 29వ వార్డులో ఈద్గా వద్ద 15 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి , దగ్గులమ్మ ఆలయం దగ్గర 21 లక్షలతో ఆదివారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్నీ గతంలో కన్నా రెట్టింపు నిధులతో అభివృద్ధి చేశాంప్రణాళిక ప్రకారం చట్ట బద్ద అనుమతులతో నిర్మాణాలు చేపట్టాలి మోలిక సదుపాయాలు కల్పన ద్వారానే పట్టణం అభివృద్ధి.జిల్లా గా ఏర్పడ్డ తర్వాత పట్టణం నలువైపులా విస్తరించడం జరిగింది.చుట్టూ పక్కల గ్రామాల శివారు ప్రాంతాలు పట్టణంలో కలపడం జరిగింది పట్టణ పరిశుభ్రత అభివృద్ధి విషయం లో రాజీ పడే ప్రసక్తే లేదు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డిఈ వరుణ్ ఏఈ శరన్ మాజీ కౌన్సిలర్ పంబల రాము బాలే శంకర్ దుమాల రాజ్ కుమార్ రాజాక్ ముకీద్ పెద్దక్క నరసవ్వ లచ్చక గిరి మాజీ కౌన్సిలర్లు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ పతకాలకు ఎంపిక అయినవారిని అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన పోలీస్ పతకాల ను అందుకోనున్న జిల్లా పోలీసులు

**జగిత్యాల,జూన్ 1, (ప్రజాజ్యోతి)ః** పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలు ఎంపిక అయన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు. విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే వారికి గుర్తింపు వస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి విధినిర్వహణలో నిజాయితీని కనబరుస్తూ మరెన్నో పథకాలు అందుకోవాలని ఎస్పి ఆకాంక్షించారు.**ఉత్తమ సేవా పథకంః**1. ఏఆర్ స్ఐ – రామస్వామి (డిఏర్)డిస్టిక్ ఆర్మ్డ్ రిజర్వ్ – జగిత్యాల

2. ఏస్ఐ – శ్రీనివాస్ డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్(స్ బి ) –జగిత్యాల

**సేవా పథకంః**1. ఎండి. జమీల్ అహ్మద్, ఏస్ఐ – మెట్ పల్లి పోలీస్ స్టేషన్

2. జి.నరసింహారెడ్డి, ఏస్ఐ – మెట్ పల్లి

3. స్. బిక్షపతి, ఏస్ఐ – డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్

4. ఎం.సత్తయ్య, ఏస్ఐ– కోరుట్ల

5. స్.శ్రీనివాస్, ఏఆర్ స్ఐ – డిఏర్ –జగిత్యాల

6. ఎం.మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ – మల్యాల

7. నీళ్య నాయక్, హెడ్ కానిస్టేబుల్ – కథలాపూర్

8. డి.శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ – కథలాపూర్

9. జి.రవి, హెడ్ కానిస్టేబుల్ – మల్యాల

10. మహమ్మద్ ఇలియాస్ అహ్మద్, హెడ్ కానిస్టేబుల్ – మేడిపల్లి

11. ఎస్.నాగన్న, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ – డి ఏఆర్ జగిత్యాల

12. జి.మల్లారెడ్డి, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ – డిఏర్ జగిత్యాల

13. కే.రాజమౌళి, హెడ్ కానిస్టేబుల్ – గొల్లపల్లి

14. స్.తనోబా, హెడ్ కానిస్టేబుల్ – ఇబ్రహీంపట్నం

15. బి. ప్రకాష్, హెడ్ కానిస్టేబుల్ – మెట్ పల్లి.

# ఉచిత కంటి పరీక్షలు చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల్ టౌన్,జూన్ 1, (ప్రజాజ్యోతి)ః** జగిత్యాల పట్టణ పావని కంటి ఆసుపత్రిలో ఆపి రోటరీ క్లబ్ జగిత్యల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 19 మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం ఉచిత కంటి అద్దాలు మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్ నాయకులు బిట్ల నరసయ్య కూతురు రాజేష్ పరశురాం గౌడ్ యం ఏ ఆరిఫ్ ఏనుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.



# సిరి హాస్పిటల్ వారి ఉచిత హెల్త్ క్యాంప్

**మెట్ పల్లి ప్రతినిధి,జూన్ 1,ప్రజా జ్యోతి:** మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని పంచాయతీ దగ్గర సిరి పిల్లల హాస్పిటల్ మెట్పల్లి వారి అధ్వర్యంలో ఉచిత పిల్లల హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగినది.హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రిలో పని చేసిన అపార అనుభవం కలిగిన డాక్టర్ చిలుక చైతన్య గారిచే ఉచితంగా 107 మంది పిల్లల కు ఉచితంగా చూడడం జరిగింది. ఈ క్యాంపులో అప్పుడే పుట్టిన పాప నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలకు చూడడం అలాగే అవసరమైన పిల్లలకు మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది, జగ్గాసాగర్ పరిసర గ్రామ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సకాలంలో సద్వినియోగం చేసుకుని డాక్టర్ కు జగ్గాసాగర్ గ్రామ ప్రజలు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇలెందుల శ్రీనివాస్, ఏనుగ%శీ%టీ లక్షణ్, మాజీ సర్పంచ్ పుల్ల జగన్, మాజీ ఎంపీటీసీ బోగా గంగాధర్,ఇలెందుల రాజు, గడ్డం శివరెడ్డి, మార్గం బ్రహ్మానందం, గూడూరు తిరుపతి, అన్నారం రమేష్, కొముల రాజపాల్ రెడ్డి, సత్యనారాయణ, శంకర్ రెడ్డి శంకర్, ముదం నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



# సూర్య దేవాలయం లో పల్లకిసేవ



**జగిత్యాల, జూన్ 01, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలో ని మంచినీళ్ల బావి సమీపంలో కొలువైన శ్రీ సూర్య దేవాలయం లో జేష్ఠ మాసం ఆదివారం షష్ఠి సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవను నిర్వహించారు ఆదివారం %–% సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూసాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజుసూర్యదేవునిఆరాధించడంవల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారం ఆరాధిస్తారుయింతంటి పర్వదినం పురస్కరించుకొని



శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు యిట్టి కార్యక్రమములో పాల్గొన్న వారు.ఫౌండర్ ,ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజి %శీ%గ్ సెక్రటరీ– వొడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్య దర్షి– వడ్లగట్ట శంకర్, ధర్మకర్త– భారతాల రాజ సాగర్, శివరామ కృష్ణ భజన మండలి వ్యవస్థాపకులు–ఏ పిరాజయ్య, మల్లారెడ్డి, పూరెల్లి రాజన్న, శ్రవణ్, ప్రవీణ్,సత్యనారాయణ,అర్చకులు చిలక ముక్కు నాగరాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంచార ముస్లిం విద్యార్థులకు ప్రవేశపరీక్షలు, నిబంధనలు సడలించాలి: ఎండి షబ్బీర్

- స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పిల్లలను వసతి గృహాల్లో చేర్పించాలి
- బాల కార్మికులు పెరుగుతున్న చర్యలు శూన్యం
- అక్షరాస్యత తగ్గితే అధికారులపైన చర్యలు తీసుకోవాలి

**మెట్ పల్లి ప్రతి నిధి, జూన్ 1, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేసవి సెలవుల తరవాత మళ్లీ పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు ఎప్పటిలాగే మొద్దు నిద్ర విడడం లేదని అన్నారు, అక్షరాస్యత శాతం పెరగాలంటే ప్రకటనలు ప్రసంగాలు వృథా ఖర్చులు చేస్తే ప్రయోజనం ఉండదు, ప్రత్యేకంగా సంచార ముస్లిం జనాభా ఉన్న ప్రాంతాల్లో విద్య వసతులు లేని కారణంగా ఎందరో విద్యకు దూరం అవుతున్నారు కాబట్టి అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పిల్లలను మైనారిటీ హాస్టల్స్ లో గురుకులాల్లో చేర్పించాలని అన్నారు.సంచార ముస్లిం లకు ఎలాంటి ప్రవేశ పరీక్షలు, నిబంధనలు సడలించి జాయిన్ చేసుకోవాలి, సమాజంలో ఉన్న మేధావులు, నాయకులు, బాధ్యత గల సంస్థలు, విద్య సంస్థలు అవకాశాలు కల్పించాలి రాయితీలు ప్రోత్సాహకాలు అందించాలి అప్పుడే 100 శాతం అక్షరాస్యత సాధించడం జరుగుతుంది, అధికారులు మొద్దు నిద్ర లేచి విద్య వసతులు లేని సంచార ముస్లిం తెగల నివాస ప్రాంతాలు పర్యటించి కౌన్సిలింగ్ చేసి వసతి గృహాల్లో చేర్పించాలని అన్నారు బాల కార్మికులు ఉంటే రేషన్ కార్డులు, గ్యాస్, విద్యుత్,నీటి



కనెక్షన్లు నిలిపివేసేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా కఠిన చర్యలు తీసుకున్నప్పుడే వంద శాతం అక్షరాస్యత సాధించడం ద్వారా రాష్ట్రం దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు వెళ్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం స్థాపకులు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్, రాష్ట్ర కోశాధికారి ఎండి షాదుల్లా, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, ఉపాధ్యక్షులు సొహైల్, పాషా భాయ్, హుస్సేన్ భాయ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇబ్రాహీం, జాయింట్ సెక్రటరీ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో 'మాన్‌సూన్'

- వానాకాలం సమస్యలను అధిగమించేందుకు 100 రోజుల ప్రణాళిక
- నేటి నుంచి సెప్టెంబరు 10 వరకు యాక్షన్‌ప్లాన్ అమలు
- ప్రజారోగ్యం, పారిశుధ్యంపై మున్సిపల్ శాఖ ప్రత్యేక దృష్టి



**జగిత్యాల, జూన్ 1:** వానాకాలంలో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం మాన్‌సూన్ పేరిట వంద రోజుల ప్రణాళికను రూపొందించింది. ఈనెల 2వ తేదీ నుంచి సెప్టెంబరు 10వ తేదీ వరకు అన్ని మున్సిపాలిటీల్లో మురుగు కాలువలు, నాలాలు, ఓపెన్, భూగర్భ డ్రైనేజీల్లో పూడికతీత పనులు చేపట్టనున్నారు. ముఖ్యంగా ముంపు ప్రాంతాల్లో డ్రైనేజీలు శుభ్రం చేయడంతో పాటు పాడైపోయిన మ్యాన్‌హోళ్లను గుర్తించి మరమ్మతులు చేపట్టనున్నారు. మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ఆయా కార్యక్రమాలు చేపడుతూ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీల్లో వంద రోజుల ప్రణాళికను అమలు చేయడానికి అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది.

**ప్రజలకు ముందస్తు అవగాహన**

వంద రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రజారోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. బస్తీలు, కాలనీలు, రహదారులు, ఇళ్ల మధ్యలోని ఖాళీ స్థలాల్లో ప్రతీరోజు బ్లీచింగ్ చేయడం, ఫాగింగ్ చేయడం, చెరువుల్లో దోమలు వృద్ధి చెందకుండా యాంటీ లార్వా ద్రావణాన్ని స్ప్రే చేయనున్నారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు ముందుస్తుగా అవగాహన కల్పించనున్నారు.

**ఉమెన్ అమృత్‌మిత్ర 2.0...**

మున్సిపాలిటీలలో వన మహోత్సవానికి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయనున్నారు. ఈ మేరకు ఉమెన్ అమృత్‌మిత్ర 2.0 కార్యక్రమంలో ఆయా మున్సిపాలిటీల్లో ప్రత్యేక ప్రదేశాన్ని గుర్తించి ఉమెన్ ఫర్ ట్రీ పేరిట మహిళలతో మొక్కలు నాటించి సంరక్షించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీంతో పాటు మున్సిపాలిటీల్లోని అన్ని పార్కులు, ఇళ్ల వద్ద, చెరువు కట్టలు, వాకింగ్ ట్రాక్‌లు, శ్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాలు, ప్రభుత్వ భవనాల వద్ద ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టనున్నారు.

**అన్ని వర్గాల భాగస్వామ్యం..**

మాన్‌సూన్ 100 రోజుల ప్రణాళికలో అర్బన్ లోకల్ బాడీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళలు, ఎన్‌జీవోలు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, శానిటేషన్ వర్కర్స్‌ను భాగస్వామ్యం చేయడానికి నిర్ణయించారు. ఇందుకు అవసరమైన ప్రచార పోస్టర్లు, ఆడియో, వీడియో రికార్డులను మున్సిపాలిటీలకు పంపారు. వంద రోజుల ప్రణాళికకు అవసరమైన వసతులను సమకూర్చడంపై దృష్టి సారించారు. మున్సిపాలిటీల వారీగా నోడల్ ఆఫీసర్లను నియామకం చేశారు.

**అన్ని చర్యలు తీసుకుంటాం..**

**-బీఎస్ లత, అదనపు కలెక్టర్**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలలో వంద రోజుల ప్రణాళిక యాక్షన్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం చేశాం. ఏ రోజు ఏ కార్యక్రమం చేపట్టాలనే దానిపై అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశాం. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, పారిశుధ్య సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. అంటురోగాలు ప్రబలకుండా వైద్య శిబిరాలు నిర్వహిస్తాం.

# నేటి ప్రజా వాణి రద్దు

**జగిత్యాల, జూన్ 01,ప్రజాజ్యోతి:** జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నాడు 2025 జూన్ 02 నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ %దీ%. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఆవిర్భావ అవతరణ దినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లా వ్యాప్తంగా నిర్వహించుటకు ప్రభుత్వ ఆదేశంలో ఉన్నందునప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం



**మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 1, ప్రజా జ్యోతి:** ప్రతియేటా గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే పోచమ్మ పండుగ వనభోజనాలను సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం వేకువజామున సభ్యులందరు డప్పు చప్పులతో పోచమ్మ తల్లి వద్దకు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనం సమర్పించి గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని పాడిపంటలు మంచిగా పండి సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులందరు పిల్లపాపలు కుటుంబసభ్యులు అందరూ ఒక దగ్గరకు చేరి పూజలు చేసి సామూహిక భోజనాలు చేసి ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులందరు కుటుంబాలతో సహా పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దామెర, జూన్ 01 (ప్రజాజ్యోతి)::** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 లో పదవ తరగతి అభ్యసించిన విద్యార్థులు ఆదివారం ఊరుగొండ లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పించిన గురువులను కలుసుకుని వారికి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ.. విద్య ప్రతి ఒక్కరినీ ఉన్నత స్థాయిలో నిలుపుతుందని అన్నారు. చదువుకున్న పాఠశాలను, చదువు చెప్పిన గురువులను మార్చిపోకూడదని అన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని పూర్వ విద్యార్థుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రాజు, రామబ్రహ్మం, శ్రీనివాసరావు, ధర్మారావు, అంతం రాజు, రవీందర్, సుదర్శన్, సోమయ్య, శ్రీమతి రాధ, గోవర్ధన్, జాకీర్ అలీ, జహంగీర్, రవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వైద్యం పై అధికారుల నిఘా ఏది

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో ఆర్ ఎం పీ వైద్యులు వైద్యం పేరుతో నిలువు దోపిడికి పాల్పడుతున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. మండలంలో విచ్చలవిడి వైద్యం చేస్తూ అర కొర రానీ వైద్యంతో ప్రాథమిక వైద్యం చేయాల్సిన ఆర్ ఎం పీ లు ఎండిలనుమించివైద్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.అమాయక గ్రామ ప్రజలకు అధిక డోసులతో ఆరోగ్యానికి హానికరంగా మారిందని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు ఆర్ ఎం పీ లపై ప్రత్యేక నిఘా ఉంచి వారు అందించే వైద్యంపై ఆరా తీయాలని వైద్యులని మించి ప్రవర్తిస్తున్న తీరుపై ఒక కన్ను వేయాలని అమాయక ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ వైద్య అధికారులు గ్రామాల్లో పర్యటించాలని ఆయన అన్నారు.దీనిపై జిల్లా డిఎంఅండ్‌హెచ్ఒ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి రానున్న సీజన్ వ్యాధుల్లో ఆర్ ఎం పీ ల చేతివాటం చూపకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.